# Ebenezer Church Fellowship

Kunaram Road, Peddapalli

## 1. నిను స్తుతించినా చాలు

నిను స్తుతించినా చాలు నా బ్రతుకు దినములో
నిను పొగిడినా చాలు నా గుండె గుడిలో (2)
ఉన్నా లేకున్నా నా స్థితి గతులే మారినా
నీ సన్నిధిలో...
నీ సన్నిధిలో ఆనందించే భాగ్యమున్నా చాలు ||నిను||

స్తుతులకు పాత్రుడవు నీవేనయ్యా
స్తోత్రార్హుడవు నీవేనయ్యా (2)
నీవేనయ్యా నాకు నీవేనయ్యా (2) ||నిను||

ప్రేమా స్వరూపుడవు నీవేనయ్యా
స్తోత్రార్హుడవు నీవేనయ్యా (2)
నీవేనయ్యా నాకు నీవేనయ్యా (2) ||నిను||

ఆరాధ్య దైవము నీవేనయ్యా
ఆశ్చర్యకరుడవు నీవేనయ్యా (2)
నీవేనయ్యా నాకు నీవేనయ్యా (2) ||నిను||

ఆదిసంభూతుడవు నీవేనయ్యా
ఆదరించు దేవుడవు నీవేనయ్యా (2)
నీవేనయ్యా నాకు నీవేనయ్యా (2) ||నిను||

## 2. ఏ పాటి దాననయా

ఏపాటిదాననయా(వాడనయా). నన్నింతగ హెచ్చించుటకు
నేనెంతటిదాననయా(వాడనయా) నాపై కృప చూపుటకు 2
నా దోషము భరియించి నా పాపము క్షమియించి
నను నీలా మార్చుటకు కలువరిలో మరణించి
"ప్రేమించే ప్రేమామయుడా నీ ప్రేమకు పరిమితులేవి
కృపచూపు కృపగల దేవా నీ కృపకు సాటియేది.
"ఏపాటి"

కష్టాల కడలిలో కన్నీటి లోయలలో
నా తోడు నిలిచావు నన్నాదరించావు 2
అందరు నను విడచిన నను విడువని యేసయ్యా
విడువను ఎడబాయనని నా తోడై నిలిచితివా
"ప్రేమించే"

నీ ప్రేమను మరువలేనయ్య నీ సాక్షిగ బ్రతికెదనేసయ్యా
నేనొందిన నీ కృపను ప్రకటింతును బ్రతుకంతా 2
నేనొందిన ఈ జయము నీవిచ్చినదేనయ్య
నీవిచ్చిన జీవముకై స్తోత్రము యేసయ్య
"ప్రేమించే" "ఏపాటి"

## 3. నీవు చేసిన మేళ్లకు

నీవు చేసిన మేళ్లకు
నీవు చూపిన కృపలకు (2)
వందనం యేసయ్యా (4)

ఏపాటివాడనని నేను
నన్నెంతగానో ప్రేమించావు
అంచెలంచెలుగా హెచ్చించి
నన్నెంతగానో దీవించావు (2) ||వందనం||

బలహీనుడనైన నన్ను
నీవెంతగానో బలపరచావు
క్రీస్తేసు మహిమైశ్వర్యములో
ప్రతి అవసరమును తీర్చావు (2) ||వందనం||

## 4. గడచిన కాలము

హల్లెలూయా స్తోత్రం యేసయ్యా (2)

గడచిన కాలము కృపలో మమ్ము
దాచిన దేవా నీకే స్తోత్రము
పగలూ రేయి కనుపాపవలె
కాచిన దేవా నీకే స్తోత్రము (2)
మము దాచిన దేవా నీకే స్తోత్రము
కాపాడిన దేవా నీకే స్తోత్రము (2) ||గడచిన||

కలత చెందిన కష్టకాలమున
కన్న తండ్రివై నను ఆదరించిన
కలుషము నాలో కానవచ్చినా
కాదనక నను కరుణించిన (2)
కరుణించిన దేవా నీకే స్తోత్రము
కాపాడిన దేవా నీకే స్తోత్రము (2) ||గడచిన||

లోపములెన్నో దాగి ఉన్నను
ధాతృత్వముతో నను నడిపించినా
అవిధేయతలే ఆవరించినా
దీవెనలెన్నో దయచేసిన (2)
దీవించిన దేవా నీకే స్తోత్రము
దయచూపిన తండ్రి నీకే స్తోత్రము (2) ||గడచిన||

# Ebenezer Church Fellowship

Kunaram Road, Peddapalli

## 5. నీతో గడిపే

నీతో గడిపే ప్రతి క్షణము
ఆనంద బాష్పాలు ఆగవయ్యా (2)
కృప తలంచగా మేళ్లు యోచించగా (2)
నా గళమాగదు స్తుతించక – నిను కీర్తించక
యేసయ్యా యేసయ్యా – నా యేసయ్యా (4) ||నీతో||

మారా వంటి నా జీవితాన్ని
మధురముగా మార్చి ఘనపరచినావు (2)
నా ప్రేమ చేత కాదు నీవే నను ప్రేమించి (2)
రక్తాన్ని చిందించి నన్ను రక్షించావు (2) ||యేసయ్యా||

గమ్యమే లేని ఓ బాటసారిని
నీతో ఉన్నాను భయము లేదన్నావు (2)
నా శక్తి చేత కాదు నీ ఆత్మ ద్వారానే (2)
వాగ్దానము నెరవేర్చి వారసుని చేసావు (2) ||యేసయ్యా||

## 6. గత కాలమంత

గత కాలమంత నిను కాచిన దేవుడు
ఈ రోజు నిన్ను ఎంతో దీవించెను
యేసయ్య నీకు స్తోత్రము - యేసయ్య నీకు స్తోత్రము

మట్టి కుండగా పుట్టించి నిన్ను
కంటి పాపగా కాపాడినాడు (2)
అందాలాలెన్నో ఎక్కించువాడు
అందరిలో నిన్ను మెప్పించుతాడు (2) ||ఇయ్యి||

యేసుని హత్తుకో ఈ లోకమందు
ఓపిక తెచ్చుకో యేసు రాక ముందు (2)
తలను ఎత్తుకొని పైకెత్తి చూడు
మరలా యేసు రాజు దిగి వస్తున్నాడు (2) ||ఇయ్యి||

కష్టాలలో నిన్ను కాపాడినాడు
నష్టాలలో నిన్ను కాపాడినాడు (2)
నీవు నమ్ముకుంటే నిను వదులలేడు
నిన్ను ఎప్పుడూ ఎడబాసి పోడు (2) ||ఇయ్యి|

## 7. గత కాలమంత నీ నీడలోన

గతకాలమంత నీ నీడలోన
దాచావు దేవా వందనం.
కృప చూపినావు – కాపాడినావు
ఎలా తీర్చగలను నీ ఋణం
పాడనా నీ కీర్తన – పొగడనా వేనోళ్ళన – (2)
వందనం యేసయ్యా – ఘనుడవు నీవయ్యా (2) ||గత||

ఎన్నెన్నో అవమానాలెదురైననూ
నీ ప్రేమ నన్ను విడిచి పోలేదయ్యా
ఇక్కట్లతో నేను కృంగిననూ
నీ చేయి నను తాకి లేపెనయ్యా
నిజమైన నీ ప్రేమ నిష్కళంకము
నీవిచ్చు హస్తము నిండు ధైర్యము (2)
"వందనం"

మాటలే ముళ్ళుగ మారిన వేళ
నీ మాట నన్ను పలకరించెనయా
నిందలతో నేను నిండిన వేళ
నీ దక్షిణ హస్తం నను తాకెనయా
నీ మాట చక్కటి జీవపు ఊట
మరువనెన్నడు నిన్ను స్తుతియించుట (2)
"వందనం"

